# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౪. — సంచిక ౧.

కాకినాడ:—శనివారము, ౧, జనవరి, ౧౯౨౧.

చందా సం॥ రు ౩. — విడిసంచిక అ ౧.


## ఓమ్.

ప్రభూ! ఒక్క గృహమును నిర్మించుటకే నీవు నీ సేవకుల [illegible]యోగించితివి. అనేక గృహములు గాదు. కాని కలిసియుండలేక వారు ప్రత్యేకముగా ఒక్కొక్క గృహమును నిర్మించుకొనుచు[illegible]రు. ఒండొరుల గృహముల నధిక్షేపించుకొనుచున్నారు. తం[illegible], కలుపుగోలుతనము లేకపోవుటలోనే మాగర్వము, మాస్వార్థ[illegible]రత్వము, మాఅవిశ్వాసము కనుపించుచున్నవి. మేమందరము ఒక్క [illegible]ధానములోని భాగములము, ఒక్క దేహములోని అంతర్భాగముల[illegible]. తండ్రీ నీవు ఒక్క గృహములో వసించుటకే మమ్ము ఆహ్వా[illegible]ముచేసితివి. అట్టి విశ్వాసమును అట్టి ఐకమత్యమును మాకు కలుగు[illegible]క?

(కేశవచంద్రుడు)

---

రుచ్యమైన పదార్థమును చూడగానే నోరు ఉవ్విళ్ళూరును. సుందరమైన వస్తువును గాంచగనే మోహము పుట్టును. శ్రావ్యమైన ధ్వనిని వినగనే చెవులు నిక్కపొడుచుకొనును, సువాసన సోకగనే ముక్కుపుటములు హాయినిజెందును. ఈ జ్ఞానేంద్రియములవలన గల్గు సౌఖ్యాతిశయము ఈశ్వర భజనవలన నీకు గలుగుచున్నదా? భగవన్నామమును వినగనే నీడెందము ఉవ్విళ్ళూరుచున్నదా? ఈశ్వర దర్శనముకొఱకు నీహృదయము తత్తరపడుచున్నదా? ఇంద్రియ భోగమునకై నీమనస్సులో గల్గెడు ఆతురత, ఆవేదన, తత్తరపాటు, తన్మయత్వము నీకు ఈశ్వర సంభోగవిషయమున కలుగుచున్నదా? కలుగనిచో భగవంతునినుండి నీవు చాలదూరమున నున్నావని స్పష్టముగా తెలిసికొనుము. ఇంద్రియ సుఖలాలసత్వమెంత తగ్గిన ఆముష్మికానంద మంత అధికమగును.

---

ప్రపంచములో ప్రపంచపు తీరున నుండుట సులభము. ఒంటిగానున్నపుడు తనతీరున తానుండుట సులభము. కాని జనసమూహమునందుండియు ఏకాంత వాసమునందలి సంపూర్ణ స్వేచ్ఛామాధుర్యమును అనుభవించువాడే మహాపురుషుడు. (యమర్సన్)

---

వృక్షము కాలుచున్నప్పుడు, పక్షులు దానిపై నుండజాలవు. అదేవిధమున కామక్రోధాదులనెడి అగ్ని జ్వాలచే దహింపబడు మానవశరీరమందు, సత్యము నిలువజాలదు.

బుద్ధుడు.

---

## సత్సంగము.

—:o:—

యవనహరిదాసు వంగదేశములోని ,, బెనాపోలెక్ '' వనమందు భక్తిసాధనను జేయుచుండెను. అప్పుడీయన వైరాగ్యమును నాశనము చేయగలందులకు గాను, రామచంద్రఖానుడు సుందరియైన వేశ్య నొకదానిని బంపించెను. వేశ్య యౌవనమున రేగి యీయననిష్ఠను చెడగొట్టగలందులకు గాను, సమయము వేచి, వాకిట గూర్చుండియుండెను. యవనహరిదాసు తనకుటీరమునందు కూర్చుండి హరినామస్మరణ జేయుచుండెను. ఈయన నామసంకీర్తన పూర్తియగునప్పటికి సూర్యోదయమయ్యెను. తిరిగి మరుదినమునందు వేశ్య వచ్చి సమయమునకు వేచియుండెను. కాని ఆయన నామజపము పూర్తియగునప్పటికి తెల్లవాఱుచుండెను. మూడవ దినమున తెల్లవాఱుచుండగా, హరినామ శ్రవణమువలన వేశ్యాహృదయము మారి హరిదాసుని పాదములమీద బడి కన్నీరు వరదలై పాఱ నేడ్చుచు ,, భక్తవరా! నేను మహాపాపిని. నే జేసిన పాపములు అనంతములు. కావున నీ పాపినియందు దయగ్రహించి కరుణింపుము.'' అని ప్రార్థింప జొచ్చెను. సత్సంగమువలననే గదా వేశ్య మహాభక్తురాలాయెను. తదుపరి గొప్పగొప్ప వైష్ణవులీమెను సందర్శించి ధన్యులైతిమని దలంచుచుండిరి.

భక్తియోగము.

# ఉత్సవ సన్నాహము.

—:o:—

బ్రహ్మోత్సవము సమీపించుచున్నది. ఇక ఎన్నోదినములు వ్యవధిలేదు. పుష్య బహుళ పాడ్యమి దినము. ఈమహోత్సవమునందు ఆనందించుటకు మన మనస్సును ఆయత్తపఱచితిమా? ఆయత్తము చేయవలసిన ఆవశ్యకములేదా? ఉత్సవమునందు పాల్గొనుటకు మనడెందము సిద్ధముగా లేకపోయినచో తన్నిమిత్తమై మనము చేయు ఇతర సన్నాహమంతయు వ్యర్థము. ఎన్నియుత్సవములు వచ్చెను; ఎన్నిపోయెను. వాని మూలమున మనకేట్టిలాభము కలిగెనో చింతింపుడు. రోడ్డుపై నెన్నియో మోటార్లు ధణధణ బరుగెత్త వచ్చును. ఎన్నియో సైకిళ్ళు రివ్వురివ్వున అరుగవచ్చును; ఎన్నియో అశ్వశకటములు గంతులువేయుచు వెళ్ళియుండవచ్చును. కాని ప్రక్కలనున్న మైలురాళ్ళకు ఎట్టి కదలికయు లేదు. ఇరువైపుల వరుసగం దీరియున్న తరుసమూహమున కెట్టి చలనమునులేదు. ఉత్సవములు వచ్చుచుపోవుచున్నను మనము గూడ ఆ మైలురాళ్ళవలె ఆ తరువులవలె కదలక మెదలక కూరుచున్నామేమో చూచుకొనవలయును. ఎన్ని కడవలతో జలమును కుమ్మరించినను నూనెరాచిన యొడలికి ఒక బిందువయినను అంటుకొనదు. మన స్థితిగూడ నట్లె యున్నదేమో పరీక్షింప వలయును.

* * *

మన ఉత్సవము బాహ్యకర్మగాదు. ఆడంబరములతో, ఆటపాటలతో పరిసమాప్తమగునది గాదు. విందలతో వినోదములతో అంతమొందునది గాదు. గృహాలంకారములతో, నూతన వస్త్రధారణముతో పూర్తియగునదిగాదు. ప్రసంగములతో సమావేశముతో తీఱిపోవునదిగాదు. ఇవి యెల్ల కేవల బాహ్యకార్యములు. ప్రధానము అంతరంగము. హృదయము పాషాణమువలె నున్నచో, జీవితములో రవ్వంతయయిన మార్పు కలుగనిచో తుదకు వీసమాత్రము మనమనస్సులో పశ్చాత్తాపమైన కలుగనిచో, ఉత్సవప్రయోజనమును మనము పొందినవారము కాజాలము. మన ఉత్సవము ఆంతరంగికము. మన ఉత్సవము ఆధ్యాత్మికము; జ్ఞానాత్మకము; భావాత్మకము, క్రియాత్మకము. మన ఉత్సవము జ్ఞానమును వికసింపజేయవలెను. హృదయమును ప్రఫుల్లము చేయవలెను. కార్యదీక్షను కలిగింపవలయును. మన జీవితమును ఒక్కమెట్టు పైకి తీసికొని పోవలయును. ఉత్సవము పరితాపాగ్నిచే పాప కల్మషమును దహించి వేయుటకు సమయము. ఉత్సవము అనుతాపజలముతో హృదయమందిరమును కడిగివేయుటకు సమయము. ఉత్సవము ఇంద్రియజాలమునకు పట్టిన విషయవాసనామాలిన్యమును వదలించి వేయుటకు సమయము. ఉత్సవము ప్రాతవడిన పాపచేలములవదలి నూతనములగు పుణ్యదుకూలముల దాల్చుటకు సమయము. ఇట్టి మహోత్సవము వచ్చుచున్నది. మనము సంసిద్ధము గావలయును.

* * *

బ్రహ్మోత్సవము సామాన్యోత్సవము గాదు. కలకత్తా బ్రహ్మమందిరమున ప్రథమోపాసన జరిగిన దినము సాధారణదినము గాదు. సకల భారతీయులును నేడు ఈ వాసరముయొక్క ప్రాశస్త్యమును తెలిసికొనక పోవచ్చును. అంతమాత్రముచే ఆ దినముయొక్క ప్రాముఖ్యతకు లోపము పాటిల్లనేరదు. యథార్థమున ఆ దినము ప్రపంచమునందలి మహా పర్వదినములలో నొక్కటిగా పరిగణింప దగియున్నది. జాతిమతకుల వివక్షతలులేక సర్వమానవులును చేరి జగత్పిత నుపాసించుటకై యేర్పడిన ఆ ఉపాసనాలయ ప్రవేశోత్సవము సామాన్యకార్యము కాజాలదు. వైష్ణవులకు విష్ణ్వాలయములు గలవు. శైవులకు శివాలయములు గలవు. శాక్తేయులకు శక్త్యాలయములు గలవు. క్రైస్తవులకు చర్చీలు గలవు. మహమ్మదులకు మసీదులు గలవు. కాని యీమందిరమట్టి భేదబుద్ధితో స్థాపింపబడినది గాదు. సర్వభేదభావములు విడిచి సకల అసూయలను పరిత్యజించి సమస్త సంకుచితాభిప్రాయములను వదలి జగదేక పితృత్వమునందును మానవ సౌభ్రాత్రమునందును విశ్వాసముగల ఎల్లవారికిని ఏర్పడిన మహా ఆలయమిది. అఖిలమానవులయందు ప్రేమ గౌరవములు వర్ధిల్లుటకై యేర్పడిన ఆలయమిది. మానవులెల్లరు ఏకకుటుంబమని మహాత్ములు పల్కిన మహావాక్కును సాధించుటకై యేర్పడిన దివ్యమందిరమిది. అట్టి మందిరముయొక్క ప్రవేశోత్సవదినము సామాన్యదినమా? ఈదినము వేవేగమే వచ్చునట్లు చేయుటకైయే ఎందరో జ్ఞానులు పర్వతగుహాలయందు బ్రహ్మవిచారము చేసిరి! ఎందఱో భక్తులు భగవన్నామ సంకీర్తనముతో భారతవర్షమును ప్రతిధ్వనింపజేసిరి! ఎందఱో సాధుపురుషులు తమ సర్వస్వమును బ్రహ్మార్పణము చేసిరి! ఈ సుదినమున గదా ఆర్యమహర్షులయొక్క మహా తపస్సు ఫలించెను? ఈ సుదినమున గదా భారతవర్షముయొక్క చిరకాలాగత ప్రఖ్యాతి జగద్విదితమయ్యెను.

ఈసుదినమునగదా హైందవుల ఉదార హృదయము సువ్యక్త మయ్యెను.

* * *

రాజర్షి రామమోహనరాయలు నేడు విశ్వజనీన మహాధర్మభవనమునకు భరతఖండమున పునాదులు వేసెను. మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు తన్మందిరమున కొకవిధమైన ఆకృతి నిచ్చెను. బ్రహ్మానంద కేశవచంద్రసేనుడు ఆభవనమును బహువిధముల నలంకరించెను. ఎందరెందరో దానిని బహువిధ యోగ్య సన్నుతసమృద్ధముగా చేసిరి. తత్ఫలము ఇప్పుడు మనోహరాకారముతో నేత్రపర్వము చేయుచున్నది. ఎందరో అందు ఆశ్రయమును పొంది ఆనందామృతము గ్రోలలాడుచున్నారు. ఈసార్వభౌమిక ధర్మముయొక్క తత్వమును గూర్చి చింతించినకొలది మనస్సునకు సంతోషము కలుగుచున్నది. నేటికిని ప్రపంచమున నెవ్వైపున జూచినను ద్వేషామయమే. ఒకమతము ఇంకొకమతమును ద్వేషించుచున్నది. ఒకజాతి వేరొకజాతిని అణగద్రొక్కుచున్నది. ఒకకులము మఱియొకకులమును చులకనచేయుచున్నది. ఒకతెగ వేరొకతెగను హీనించుచున్నది. ఏకేశ్వర విశ్వాసమేది? మానవసోదరత్వమేది? విశ్వజనీనమైన బ్రాహ్మధర్మము ఈమహాకార్యమును సాధింపవలసియున్నది. బ్రాహ్మధర్మమున ద్వేషమునకు స్థానములేదు. అన్యాయమునకు అవకాశము లేదు; కలహకోలాహలములకు కారణములేదు; ఇట్లగుటచే బ్రాహ్మధర్మము ఖండన విమర్శలను చేయదనిగాదు. నిర్దయతో ఒక్కొక్కచోట ధ్వంసముగావించునని గాదు. ఈఖండనములు, ఈధ్వంసములు ద్వేషప్రేరితములుగావు. నూతన నిర్మాణమునకై చేయవలసిన అనివార్యకార్యము. బ్రాహ్మధర్మము సత్యమును సర్వముఖముల సమాదరముతో గ్రహించుచున్నది. సకల మహాపురుషుల గౌరవించుచున్నది. సమస్త ధర్మగ్రంథముల యెడ పూజ్యతను కనబఱచుచున్నది. ఎట్టి ఉత్కృష్ట ధర్మము! ఈ సకల విషయముల గూర్చి తలపోసి కృతజ్ఞతా పరిపూర్ణ హృదయముతో మనము ఉత్సవమున ప్రవేశింపవలసిన ఆవశ్యకము లేదా?

పా॥ స॥

# పాఠశాలల బహిష్కారము.

—:o:—

ఈనెల ౨౬వ తేదిని నాగపురమునందు గూడిన దేశీయ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీయుత విజయరాఘవాచార్యులవారి యుపన్యాసములోని భాగము:—

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలనుండియు ప్రభుత్వ సాహాయ్యము పొందెడి పాఠశాలలనుండియు తొలగింపుడు అన్న కార్యక్రమమునందు ముఖ్యాంశమైయున్నది. ఈయంశమును గూర్చి మీకు కొంత యనుభవము కలిగెను. ఈ భాగమును కొనసాగింపవలయునా? లేదా? యని మీరు నిర్ణయింపవలయును. ఉద్యమముయొక్క ముఖ్యోద్దేశము మనమెరుగుదుము. జాతీయతాయుత ప్రభుత్వమును స్థాపింపజేసి కిలాఫతు సమస్యను పరిష్కరింప జేయుటకుగాను ప్రభుత్వమువారిని బలవంతపెట్టుటయే మన యుద్దేశము. పాఠశాలలను ఖాళీ చేయుటవలన ప్రభుత్వమువారిని స్తంభింపచేయుటకు సాధ్యపడునా? ప్రభుత్వమువారికి పాఠశాలలను కళాశాలలను పోషించు భారము తవలిపోయినచో ఇంకను కను ధనము, ఇందుకు కొరకు ౧౦ కోట్ల రూప్యముల సాంవత్సరికవ్యయము. ఇతర కార్యములకు ఉపయోగపడదా? ఇది జాతికి మంచిదా? జాతీయ ప్రతిష్ఠానములను స్థాపించుటచే మనకీ సామ్రాజ్య [illegible] ద్రవ్యము దక్కుచున్నదా? ఇందుకు ౧౦౦ కోట్ల రూపాయల పెట్టుబడి యుండవలయును. భూములను కొని భవనములను నిర్మించి గ్రంథాగారములను కట్టి ప్రయోగశాలలను నిర్మించుటకు విశేష ద్రవ్యము కావలయును. ఈద్రవ్యమంతయును సంపాదించుటకు ఎట్లు సాధ్యమగును? జాతీయ విద్యాప్రతిష్ఠానములలో విద్యార్థులు పొందునట్టి ఇంతటి ధన మనకెక్కడనున్నది. ఈ సామ్రాజ్యము, ఇతర ఉపకరణములు సమానముగ నున్నచో అప్పుడు వర్గభేదము గాని జాతీయ ప్రతిష్ఠానము లుంచుట దేశమునకు మంచిదే. మనము కలలోనైన సంపాదింపలేని డబ్బు పెట్టెను, [illegible] దీనికి సంబంధమేమి? కార్యక్రమమును ఆలోచించునప్పుడు ఇంకను అనేక విషయములను ఆలోచింపవలయును. విద్యార్థులు శాంతివాతావరణములో తమ విద్య నభ్యసింపవలయును అని మొట్టమొదట అంగీకరించిన విషయమే. అట్టి స్థితిలో వారిని రాజకీయపు గుంపులలోనికి దింపుట అన్యాయముకదా. కార్యక్రమమును యీ మధ్యలో నిమిత్తము లేనంత కొనసాగింపవలెనా? మనకు కావలసినది స్వరాజ్యము. జాతి స్వతంత్రముగ నుండవలయునన్న మన బాలురు స్వతంత్రముగ నుండవలయును. విద్యార్థులను తమ తల్లిదండ్రులనుండియు తాత ముత్తవ్వలనుండియు, అన్నలనుండియు, అక్కల నుండియు వేరుపఱచుట యీ మన్ననలకు తగునా? మనము తక్షణము జాతీయతాయుత ప్రభుత్వమును నిర్మించుచున్నను ఆంగ్లేయులు పట్టుబట్టి ఆటంకములు కల్పించిన యెడల నిట్లు విద్యార్థుల నెంతకాలము పాఠశాలలనుండి తొలగించవలెనని యున్నారు? అట్లింత కాలము చేయవలయునో మన మెన్నరాము జెప్పజాలము. విద్యార్థుల నట్లు తొలగించిన యెడల వారి విద్యాభ్యాసమును కాటకములు గలిగి దేశమునకు కష్టము సంప్రాప్తింపదా? జాతీయ ప్రతిష్ఠానములు బయలుదేరి విద్యార్థుల చదువుకొన నవకాశము గల్గించువరకు, నాడు గనన్న మొంటు పాఠశాలలను [illegible] మన్న పాఠశాలలను త్యజించి జాతీయ పాఠశాలలలో చదువుకొనుడని చెప్పుట నేరము. అట్లుగాక జాతీయ పాఠశాలలు బయలుదేరక పూర్వమే విద్యార్థులు యిప్పుడున్న పాఠశాలలను త్యజింపవలెనన్న మాట వేరు.

(ఆంధ్రపత్రిక.)

సత్యమేవ జయతేః

# ధర్మసాధని

శనివారము, ౧, జనవరి, ౧౯౨౧.

## ధర్మసాధనీ జన్మదినము.

—:o:—

నేడు (జనవరి. ౧) ధర్మసాధనీ జన్మదినము. ఈ రోజుతో ధర్మసాధని యేఁడేండ్ల ప్రాయము బడసి నూతనవత్సరమున ప్రవేశింప నున్నది. అనంతకాల ప్రవాహమున ఏడు సంవత్సరముల వయస్సు ఏపాటిది? కాని యీకొలదికాలమునె మహా ప్రసాదముగ భావించు చున్నాము.

వందలకొలది వత్సరములు జీవించు పశుపక్ష్యాదులు అనేకము గలవు. ఎంతకాలము జీవించినను అవి కాలమహిమను గ్రహింపజాలవు, కాలచక్రమును త్రిప్పు సర్వేశ్వరుని యనంతజ్ఞానమును గొనియాడ జాలవు; ఆ కాలాతీతునితో సంయోగముపొంది సుఖించు భాగ్యము వానికిలేదు. మానవు డన్ననో అట్లు గాడు. కాలప్రవాహమున ఊరక, అంధముగ, కొట్టుకొని పోవుట లేదు. వానికి విజ్ఞానచక్షువు గలదు. క్షుద్రజీవులమాడ్కి చర్మచక్షువుతో ప్రపంచము యొక్క యుపరిభాగమును మాత్రము చూచి సంతుష్టినొందు స్వభావము మానవునిదిగాదు. అతడు తన జ్ఞాననేత్రముతో జగత్తునందు జరగు ఘటనల పరిశీలించి సృష్టిరహస్యమెరుంగుటకు, సృష్టికర్త యొక్క అనంతశక్తిని స్తుతించుటకు, ఆ విశ్వవిభునితోడి యైక్యత ననుభవించి యానందించుటకు సమర్థుడై యున్నాడు. ఈశ్వర ప్రభావము గుర్తించుట కెప్పటి కప్పుడె సంపూర్ణముగు అవకాశము గలదు. ప్రపంచము ఈశ్వర రచన. చిత్రకారుడు ఏసుందరరూపము చిత్రింపనున్నాడో, అది, వాడు ఆరంభమునుండి గీయు ప్రతిరేఖయందును కనుగొనుటకు వీలుగనుండును. శిల్పకారి ఏ చక్కని విగ్రహము చెక్కనున్నాడో, అది, వాడు మొదటినుండి తీసివేయు ప్రతిభాగమునందును తెలిసికొనుటకు వీలుగనుండును. అందరికి అంతటి గ్రాహ్యశక్తియుండుట కష్టమైయుండినను, ప్రయత్నము చేసినయెడల ప్రతి మానవుడు ఆ శక్తిని సంపాదింపగలిగి యున్నాడు. అటులనె ప్రతి మానవుడు బుద్ధిని తీక్ష్ణముచేసికొనుచు సూక్ష్మగ్రాహియై యీశ్వరుని యపార ప్రపంచమహిమను అతడందు సంఘటిల్లజేయు ప్రతి ఘటనయందు గ్రహింపగలడు. ప్రపంచము శూన్యమునుండి పూర్ణత్వమునకు, కురూపమునుండి సురూపమునకు, అనాగరకతనుండి నాగరకతకు, పరిణామము జెందుచున్నది. కాని ప్రపంచము ఏ గమ్యస్థానము చేరవలసియున్నదో స్పష్టముగ గ్రహింపగలిగిన మహాత్ములు అన్నికాలములందును గలరు. వారు అది తాము జీవించియున్న కాలమున కలుగు ఘటనల వలననె ప్రపంచమప్పటికే స్థితియందున్నను తెలిసికొన గలుగుచున్నారు. ఎన్ని వేల వత్సరముల క్రిందటనో "ఆనందాద్ధ్యేవఖల్విమాని భూతానిజాయన్తే, ఆనందేన జాతాని జీవన్తి, ఆనందం ప్రయన్త్యభి సంవిశంతి" అని ఋషివర్యులు నుడివిరి. ధన్యాత్ములు ఒక యుగమున గలరు, ఇంకొక యుగమున లేరని చెప్పుటకు వలనుపడదు. ప్రపంచమునందు ధన్యజీవనము బడయుటకు ఎప్పుడును అవకాశము గలదు. జన్మసాఫల్యమునకై యెప్పటికొ నిరీక్షింప బనిలేదు. వాయసమువలె వేయియేండ్లు బ్రతుకుటయు నక్కర లేదు. ఆత్మను శుద్ధిచేసికొనిన-చో, ఈక్షణమందె మనకు ఈశ్వరదర్శనము కాగలదు. ధర్మసాధని గడపిన జీవితము కొలదియె గాని యీకాలమందును ధర్మమును తెలిసికొని సాధించుటకు దాని కెంతయొ అవకాశము గలదు. సంపూర్ణ ఉత్తమజీవనము ప్రదర్శింప గలిగియు ప్రదర్శింపనేరక యింకను ధర్మమార్గమున ధర్మసాధని తప్పటడుగులు వేయుచుండుట విచారకరమె. కాని తనకెక్కువ శక్తిని ప్రసాదించి తన విధానముల బాగుగ గ్రహించి వెల్లడించు భాగ్యము ఈశ్వరుడొనగూర్ప గలడని ధర్మసాధని ఆశగొని యున్నది. ఈ స్వల్పకాలములో నహింతము ఈశ్వరుడు తనకు దారి చూపెనని సాక్ష్యమీయ గలిగియున్నది. ఈశ్వరానుగ్రహమున ధర్మసాధని ధర్మజీవనమున శీఘ్రగమనము గలిగి వర్థిల్లును గాక!

ధర్మమనగా కేవల ఆదర్శము, కేవల భావము, కేవల వర్తనము అని ధర్మసాధని మొదటినుండియు స్వీకరించి యుండలేదు. ఉన్నతాదర్శమునందు దృష్టిగలిగి యుత్తుంగభావమున నోలలాడుచు పవిత్రవర్తన

ముతో చరించు జీవనమె ధర్మమని ధర్మసాధని చాటుచుండెను. మనవర్తనమును చక్కపరచని ఆదర్శము, మనజీవనమును పావనము చేయని భావము నిష్ప్రయోజనములనియు, ఆదర్శము, భావము బాహ్యావర్తనముగ ఎంతవరకు పరిణమింపగలవో అంతవరకే వానికి విలువగలదని చెప్పుచుండెను. అనుష్ఠానమునకు ప్రాముఖ్యతనిచ్చినప్పుడు, ఆదర్శము యొక్కయు, భావము యొక్కయు ఆవశ్యకతను ధర్మసాధని అంగీకరింపకపోలేదు. అవి జీవనప్రవాహమునకు మూలములె. నదీమూలమె శుష్కించిన, మలినమైన, నదియంతయు శుష్కింపవలసినదె; మలినము గావలసినదె. నదీమూలము నిరంతరము నిర్మలజలము గలిగియుండుట యెట్లావశ్యకమో, అట్లనె జీవనాదర్శములు, భావములు ఎల్లప్పుడు పవిత్రములై యుండుటయు ఆవశ్యకము. ధర్మశూన్యమై నీతిబాహ్యమైన ఏఘునవర్తనమును ధర్మజీవనమనిపించుకొనజాలదు. కాన జ్ఞానభక్తి కర్మలను సమన్వయపరచి సాధించుట వలననె ధర్మజీవనము ఏర్పడగలదు. జ్ఞానభక్తి కర్మల సమన్వయమును గూర్చిన ప్రబోధము మనదేశమున కెంతయొ గావలసియున్నది. అందుకై ధర్మసాధని తన యోపికకొలది ముందును పాటుపడగలదు. ఈయంతశ్శక్తుల సామరస్యమునకువలెనే సకల బాహ్యవృత్తుల సామరస్యమునకు అనగా సర్వతోముఖజీవన సంఘటనమునకు తగినటుల ప్రకృతజీవనమును సంస్కరించుటకు ధర్మసాధని కృషిసలుపును.

గత సంవత్సరమునందు ధర్మసాధని కనేకవిధముల సాహాయ్యము చేసినవారెల్లరకు హృదయపూర్వక వందనము లర్పించుచున్నాము. ధర్మసాధనికి ఒక కాగితము తగ్గించినను, దాని ఆర్థికస్థితి తృప్తికరముగా లేదు. కాగితముకొరకు చాల సొమ్ము వ్యయమై పత్రిక ముద్రాలయమునకు అచ్చునిమిత్తము బాకిపడినది. ముద్రాలయము దానికాళ్ళపై అది నిలువగలిగినయెడల, అది పత్రికకు కొంతసహాయ్యము చేయవచ్చును. కాని ముద్రాలయమింకను స్వయం పోషణముచేసికొనగల స్థితికి రాలేదని యీతూరి ప్రచురించిన దాని లెక్కలవలన తెలియగలదు. చందాదారుల సంఖ్య వృద్ధిజేసిననేగాని పత్రికయొక్క ఆర్థికస్థితి బాగుండనేరదు. కాన అందుకు కృషిసలుప మిత్రులెల్లరు ప్రార్థితులు.

---

వారణాశి విశ్వవిద్యాలయము:—

వారణాసి విశ్వవిద్యాలయమునకు జేర్చి వ్యవసాయ కళాశాల స్థాపింపబడును. అందుకై గంగానదినుండి ఒక కాలువను కలాశాలావరణములోనికి త్రవ్వింపబడును. కాలువ ఆక్రమించిన స్థలమును కాశీ మహారాజుగారు ఇచ్చిరి. రాయి గంగారామ్ బహద్దరుగారు ౨ లక్షలరూపాయలనిచ్చిరి.

---

# ధర్మసాధనీ ముద్రాలయము.

———o:o:o———

## లెక్కలు.

(ఆరంభమునుండి 31—12—20 తేది వరకు)

### జమ.

| | | | |
|---|---|---|---|
| విరాళములు | రు. 2227 | 0 | 0 |
| అచ్చు పని వలన వచ్చినది | 404 | 15 | 6 |
| బదులు పుచ్చుకొనినది | 31 | 3 | 0 |
| | రు. 2663 | 2 | 6 |

### ఖర్చు.

| | | | |
|---|---|---|---|
| క్రౌనుసైజు ప్రెడిలు, టైపు, స్టాండులు మొ॥ రైలుచార్జీలు మొ॥ | 2000 | 5 | 3 |
| విరాళములు వసూలుచేయుటకయిన ప్రయాణపు ఖర్చులు | 100 | 10 | 3 |
| ఎస్టాబ్లిష్మెంటు | 400 | 9 | 0 |
| ఇంటి అద్దె | 34 | 0 | 0 |
| కాగితము | 91 | 15 | 0 |
| సిరా, సబ్బు, నూనె మొ॥ | 25 | 10 | 6 |
| కట్టింగు, బైండింగు పనులకు ఇచ్చినది | 4 | 7 | 0 |
| రైలు, పార్సిలు, పోస్టల్ ఖర్చులు | 4 | 14 | 0 |
| | రు. 2662 | 7 | 3 |
| నిలువ. | రు. 0 | 11 | 3 |

పై లెక్కలవలన విరాళముల మూలమున వసూలయిన మొత్తములో ముద్రాలయపు సామానుల ఖర్చు, ప్రయాణపుఖర్చు పోగా మిగిలిన రు ౧౨౫-౦-౬ ముద్రాలయము నడపుటకై వ్యయమైనటుల తెలియగలదు. ధర్మసాధనీ పత్రికను అచ్చువేసినందుకు డిశంబరు మాసాంతమువరకు రావలసిన సొమ్ములో రు ౧౯౨-౦-౦ రావలసియున్నది. కాన రు ౧౨౫-౦-౬ ధర్మసాధనీ పత్రికకు పెట్టుబడి యని తలంపబడవలెను.

ముద్రాలయమునందు ఇప్పుడు కొంతసైపు, కొన్ని పనిముట్లు ఆవశ్యముగ గావలసియున్నది. వాని కొరతచే కొన్ని అచ్చుపనులను చేయుటకు వీలుగాక పోవుచున్నది. ఆకొరతలు తీసివేయబడినచో, ముద్రాలయమునకు ఎక్కువ ఆదాయము రాగలదు. అందునకు కావలసిన సుమారు రు ౩౦౦ లు విరాళముల మూలమున నొసంగుటకు, మరియు అచ్చుపనులు ముద్రాలయమున చేయించుకొనుచు ముద్రాలయము త్వరలో స్వయం పోషణము చేసికొనగల స్థితికివచ్చునట్లు చేయుటకు అభిమానులెల్లరు ప్రార్థితులు. ఇదివరకు పత్రికయందు అంగీకరింపబడిన విరాళముల మొత్తము రు ౨౨౨౨ లు మాత్రమె. కాని యిటీవల శ్రీనాభి జగన్నాధరావు బి. ఏ; బి. ఎల్ గారు రు ౫ లు పంపియుండుటచే రు ౨౨౨౭ లు మొత్తముగా చూపబడెను. ఇప్పుడు రు ౩౧-౮-౦ అప్పుతో చేతిలో ౦-౧౧-౩ మాత్రమె గలదు. ఈశ్వరుడు ఏతీరున సాహాయ్యము చూపి ముద్రాలయ నిర్వాహణమునకు తోడ్పడునో తెలియదు. అంతకు ఆయనిదె భారము.

---

# బ్రాహ్మసమాజము.

## బ్రాహ్మసాధనాశ్రమము, కాకినాడ.

### ఏడవ సంవత్సరోత్సవము.

గతమాసము ౨౫ వ తేదిన మాఆశ్రమము యొక్క యేడవ వార్షికోత్సవము జరుపబడెను. ఉదయమున అల్పాహారములు, భజన అయిన తరువాత శ్రీ వి. పి. రాజు బి. ఏ. గారొక ప్రార్థన జేసి క్రిస్మస్ సందర్భముగా కొన్ని భాగములను గ్రంధములనుండి చదివిరి. సాయంకాలము నాలుగుగంటలకు శ్రీ ఆదిపూడి సోమనాధరావుగారు భాగవతపురాణము చెప్పిరి. పిమ్మట అల్పాహారము లొసంగబడిన తరువాత శ్రీ పెద్దాడ రామస్వామి ఎమ్. ఏ. గారు ఈశ్వరోపాసన సలిపి సేవక కర్తవ్యముల గూర్చి ధర్మప్రసంగము గావించిరి. మిత్రులు సమావేశమై కొంత నూతనోత్సాహము బడయుటకు ఉత్సవము తోడ్పడెను.

---

## ఆంధ్రబ్రాహ్మమండలి, కాకినాడ.

౨౬-౧౨-౨౦ తేదీని జరిగిన కార్యనిర్వాహక సంఘసభలో ఈదిగువ తీర్మానములు చేయబడినవి.

౧. జమాఖర్చులు చదువబడినవి. అంగీకరింపబడినవి. ఈదినమునకు నిలవ, రు ౩౮౩-౧౫-౧౧.

2. Read letter dated 19-12-20 from Mr. P. Ramaswami M. A., supported by Mr. P. Venkatappayya proposing that on moral grounds the membership of Mr. Mokkapati Ramamurti may be declared to have ceased.

Resolution:—The proposal is carried unanimously under Rule 5 of the Rules of the Andhra Brahma Mandali.

(నైతిక కారణముల వలన మొక్కపాటి రామమూర్తిగారి మండలి సభ్యత్వము తొలగినదిగా భావింపవలెనని శ్రీ పెద్దాడ రామస్వామిగారి యొక్క ప్రతిపాదనలు, శ్రీ పమ్మెన వెంకటప్పయ్యగారిచే బలపరుపబడి సభ్యులచే నేకగ్రీవముగా నంగీకరింపబడినది.)

౩. శ్రీయుతులగు (౧) బి. నాగేశ్వరావుగారు. (౨) సి. యల్. నరసయ్యగారు, (౩) య. సన్నయ్యగారు, (౪) యస్. సూర్యనారాయణగారు, (౫) కేశవసాహుగారు, (౬) అరిధి లింగరాజుగారు, (౭) దున్న రంగనాయకులుగారు, (౮) క్షేత్రమోహనసాహుగారు, (౯) శ్రీమతి రొక్కం సుందరమ్మగారు, సభ్యులుగా నంగీకరింపబడిరి.

౪. శ్రీ వి. పి. రాజు బి. ఏ. గారు రచించిన Spirit of Brahmoism అను వ్యాసము మండలి తరఫున రాబోవు మాఘోత్సవములోగా వేయి ప్రతులు ప్రచురింపవలసిన దని తీర్మానించబడినది.

వి. పి. రాజు,
కార్యదర్శి.

---

## విశాఖపట్టణము.

ఈనెల ౧౯ తేది ఆదివారము సాయంకాలము బ్రహ్మోపాసనా మందిరములో శ్రీ రొక్కం బాలకృష్ణరావుగారు ఉపాసన సలిపి సాన సూరన్న లక్ష్మమ్మ గార్లకు గలిగిన ముద్దుబిడ్డకు "పద్మావతి" యని నామకరణ మొనర్చిరి. సూరన్న లక్ష్మమ్మ అనువారిద్దరు పితృమాతృ హీనులయి కాకినాడలోని అనాధశరణాలయమునకు తేబడి శ్రీ పిఠాపురం రాజాగారివల్ల పెంపబడి విద్యాబుద్ధులు గరపబడి వివాహ మొనర్పబడి యుక్త కాల మువచ్చినపిమ్మట స్వాతంత్ర్యముతో జీవించుటకు పంపబడిన వారు. తల్లి, తండ్రి సంబోధనయే యెరుగని వీరలను ఆపదవులకు అర్హులనుగా జేసిన ఆపరమదయానిధియగు అనాధరక్షకునకు అనంతకృతజ్ఞతా వందనములు. శిశువును నిరంజనుడగు నిత్యానందుడాశీర్వదించును గాక ?

శ్రేయోభిలాషి.

---

౧౯౨౦ సంవత్సరం నవంబరు నెల ౨౯ తేదిని విశాఖపట్టణ బ్రహ్మోపాసనా మందిరములో "శివనాధ ఆస్తికగ్రంథాలయ" మను పేరిట నొక పుస్తక భాండాగారము నెలకొల్పబడినది. ఇందులో ప్రస్తుతం ౧౦౦ ఆంగ్లేయ ఆంధ్ర గ్రంథములు గలవు. శ్రీయుత పిళ్ళాశెట్టి నారాయణరావుగారివల్ల ఒక అద్దపుబీరువయున్ను కొన్నిపుస్తకములున్ను బహుమతిగా నొసంగబడెను. ఇంకా గ్రంథములున్ను ఒక గడియారమున్ను ఇచ్చుటకు నుద్యుక్తులై యున్నారు. కొందరి మిత్రులవల్ల కొన్ని పుస్తకములు దానము చేయబడెను. ఇందులో మెంబర్లుగా చేరనిచ్ఛగించువారు విద్యార్థులు నెలకు ఒకణాకు తక్కువకాని మొత్తమును ఇతరులు రెండణాలకు తక్కువ కాని మొత్తమును చందారూపముగా చెల్లింపవలెను. శ్రీ తాయి లక్ష్మినారాయణరావుగారు సహాయ కార్యదర్శిగనుండి పనులు నెరవేర్చుచున్నారు.

రొక్కం బాలకృష్ణరావు.

---

## The Dharma Sadhani Press,

COCANADA.

***All Kinds of Job work***
***in***
**English & Telugu**
***Promptly and Neatly***
***executed.***

---

**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

### S. S. L. C. Public Examination 1921.

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.
(2) S, S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

—::—

### S. S. L. C. Public Examination 1922.

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0.
(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*

## కేసరి—పత్యత్రియము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 0. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-5.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

---

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**
*Sri Venkatesa Perumal koil Sannithy,*
TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,
శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజాపూరు.

7. నేత్రబిందు:—కండ్లనొప్పి, కండ్లపోటు, కండ్లలోనుండి నీరుకారుట, రేచీకటి, పిళకట్టుట, మాంసము పెరుగుట, పువ్వుపడియుండుట, కండ్లమంటలు, కండ్లెరుపు, కండ్లదురద, కండ్లుపొగ మూరినట్లుండుట, కనుబొమలనొప్పులు, వీటిని గుణపరుచును. చదువువారికిని యెప్పుడున్ను చూపుమీరపార్శ్వలో వుండువారలకును అతి విమర్శయైన ఔషధం. ఈమందు వుపయోగముచేయువారలు ముక్కుద్దము వేసుకోవలసినది అనావశ్యము. సీసా 1 కి వెల అణాలు 8. 1 టి మొదలు 6 సీసాలవరకు పంపుటకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

8. కర్ణబిందు:—చెవులో చీముకారుట, నొప్పి, పోటు, చెవులు మూసికొని గుమ్మునియుండుట, కూతలు, చెవుడు వీటిని గుణపరచును. చెవులు బాగావినును. సీసా 1 కి వెల అణాలు 8; 1 టి మొదలు 6 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

9. సర్వాపాదసంహారి:—నడుము, తొడయొక్క సందులు మొదలగు యేసలములోనైనను మేహపొడ, యెంగిలిచిమములు, మూగతీట, మూగగజ్జి, శిబ్బి మొదలగు వ్యాధులను బొత్తిగామాని శీఘ్రములో గుణపరచును. సీసా 1 కి వెల అణాలు 4. 1 టి మొదలు 12 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒకవారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు, మెల్లగా పనిచేయును, అన్నితత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2-0-0. 1 మొదలు 3 సీసాల వరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క పేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

వెల స్వల్పము! సీసా ౧-కి ౦=౮=౦ అణాలు మాత్రమే!! గుణమధికము!!!

పంచభాషను చూచికొనిన మోసము కలుగదు.

# అమృతాంజనము.

అన్ని నొప్పులకు పరమౌషధము.

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్లు బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్లను పోగొట్టును. ఇవి యని యనేల సకలవిధమైన నొప్పులకు సంజీవినివంటిది. వనమూలికలచే హిందూదేశమందు తయారు చేయబడు మంచి మందు. దీనిని విదేశములలోని అనేకులు వాడుచున్నారు. గొప్పగొప్ప వారిచే వేలకువేలు యోగ్యతాపత్రికలు పొందియున్నది. అన్ని దుకాణములలోను చిక్కగలదు. ఒకసారి పరీక్షించి చూడుడు.

# తామర తైలము.

తామర, తీట, ఏనుగగజ్జి, దురద, ఉంగరములవంటి చుట్లు, రసికారుట, వెంట్రుక లూడిపోవుట మొదలగు చర్మరోగములను నాశనము చేయగలదు. రాజారాణి బొమ్మను చూచికొనుట మంచిది. వెల ౦-౬-౦ లు మాత్రమే.

# మోహినీ తైలము.

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. ౫ తులములు నూనెగల సీసా ౧కి రూ ౦-౧౨-౦.

# దంతచూర్ణము.

పంటినొప్పులకు దివ్యౌషధము; సువాసన గలిగియుండును. సర్వసామాన్యముగ వాడుటకు తగియున్నది.
డబ్బి ౧కి వెల ౦-౨-౦; ౧౨ కి రూ ౧-౨-౦ లు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రెరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

# ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము 'పండిట్', మదరాసు. } డి. దేశికాచార్యులు, జాయింటు ప్రొప్రయిటర్లు.


# ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | ౧ సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dhrma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


R. As.

To M. R. Ry.